# ఆచరణ అత్యవసరము

**అధ్యాపకులారా!**

మానవులకు అత్యవసరమైనది సద్గుణము, సదాచారము. ఇవి మానవుని నీతిపైన ఆధారపడి ఉంటున్నవి. నీతి అనగా నడవడికయొక్క పూర్ణ స్వరూపమే. రాజ్యముగాని, సంఘముగాని, వ్యక్తిగాని ఈ నీతిని కోల్పోయినప్పుడు లేక నీతికి విరుద్ధముగా ప్రవర్తించినప్పుడు రాజ్యము సంఘము వ్యక్తి పతన మగుటయే కాక అనేక సంవత్సరముల నుండి సంపాదించుకున్న నాగరికత కూడా పతనము అవుతుంది. తనను తాను శాసించుకొన గలిగినటువంటి వాడు మాత్రమే ఇతరులను శాసించుటకు అధికారి కాగలడు. తనను తాను శాసించు కొనటమునే సంస్కృతమునందు దమము అన్నారు. ఈ దమమును సాధించినవాడే దాంతుడు. ఈనాడు లోకమునకు దాంతుడు కావలెనుగాని వేదాంతుడు కానక్కరలేదు. దాంతుడనగా శాసించుకొను శక్తి కలిగినవాడు దాంతుడు. జాతియొక్క దేశముయొక్క అభివృద్ధి గాంచవలెనన్న కేవలము మేడలు, మిద్దెలు, మిల్లులు ఇత్యాది అభివృద్ధిగాంచటముచే దేశము ఏమాత్రము కూడను అభివృద్ధిని పొందలేదు. నీతిపరులైన స్త్రీ పురుషులు కావాలి. ఈనాటి లోకము లోపల సిరిసంపదలుగాని, భోగభాగ్యములుగాని, నీతి నిజాయితీల పైననే ఆశ్రయించి ఉన్నాయి. భగవంతుని యొక్క స్థిర నిలయము కూడను నీతి నిజాయితీలే. జ్ఞాన విజ్ఞానముల యొక్క విలాసస్థానములైన వేదములు కూడను నీతి నిజాయితీల పైననే ఆధారపడి ఉన్నది.

ఇట్టి నీతి నిజాయితీలు విద్యార్థులయందు అత్యవసరము. విద్యార్థులకు నీతి నిజాయితీలను బోధించవలెనన్న అధ్యాపకులు అత్యవసరము. కేవలము విద్యార్థులకుతమకు తాము సంస్కరింప చేసుకునే శక్తి ఉండదు. తల్లిదండ్రులకు కొంతమందికి ఉండవచ్చునేమోగాని చాలామందికి పిల్లలను సంస్కరింప చేసే శక్తి సామర్థ్యములు సర్వులకు తల్లిదండ్రులకు ఉండవు. వారి వారి గృహస్థ పరిస్థితులను పురస్కరించుకొని వారి సంస్కార శక్తిని కొంతవరకు మాత్రమే పెంచుకొనుటకు వీలవుతుంది. గానీ అమితముగా అభివృద్ధి గావించుకొనుటకు ఇది సాధ్యము కాదు. అట్టి సంస్కరింప చేసే అధికారము ఒక్క గురువునకు మాత్రమే ఉన్నది. ఇతనికి

sri sathyasai vahini amrutam

విద్యాశక్తియందు, అనుభవశక్తియందు, ఆచరణశక్తియందు, ప్రబోధశక్తియందు, ప్రచారశక్తియందు సమర్థతగల అధ్యాపకునిగా ఉండినటువంటి వ్యక్తి ఇట్టి పిల్లలకు ప్రబోధించుటకు తగిన అధికారిగా ఉండగలడు. శిల్పి ఒక శిల్పమునే అనేక రీతులుగా సంస్కరించి ఏ విధముగాను ఉపయోగములేని శిలను గొప్ప విలువైన రూపముగా తీర్చిదిద్దుతాడు. ఈ విధమైన సుందరమైన రూపముగా తయారుచేసిన శిల్పి ఆ సుందర రూపము దేవాలయమునందు ప్రతిష్ఠచేసి తద్వారా అనేక వ్యక్తుల వందనము లందుకొనునట్లు చేయగలడు. ఎట్టి ఉపయోగములేని శిల ఈనాడు ఇందరి వందనములు అందుకోవటము ఎంత గొప్పదనము. ఎవరి నుంచి వచ్చింది దీని విలువ. ఇది శిల్పియొక్క శక్తి సామర్థ్యముల చేతనే ఇంత విలువ వచ్చింది. అదే విధముగానే ఈనాటి మానవుడు నిరుపయోగమైన మానవుడు, శక్తిహీనుడైన మానవుడు సరైన స్థితికి మనము తీసుకొని రావలెనంటే అధ్యాపకుడే దీనికి శిల్పి. అధ్యాపకుడు ఏ విధమైన ప్రబోధలు తనకు అందిస్తాడో, అధ్యాపకుడు ఏ విధమైన నడతను తనకు అందిస్తాడో వాని భవిష్యత్తు దానిపైన ఆధారపడి ఉంటుంది.

**ఆచరణ అత్యవసరము**

ఈనాటి విద్యార్థులకు తెలివితేటలు అధికముగా ఉన్నవనే సత్యమును ఉపాధ్యాయులు మరువకూడదు. మనకు ఉపాధ్యాయులు బోధించే బోధన లోపల ఎంతవరకు ఉపాధ్యాయులు దీనిని ఆచరిస్తున్నారు అనే దృష్టి విద్యార్థులపైన ఉంటున్నది. కనుకనే అధ్యాపకుడు తనయొక్క నిత్యాచరణయందు ఉండిన విషయములను విద్యార్థికి బోధించుటకు సంసిద్ధుడై వుండాలి. అప్పుడే విద్యార్థి దానిని సులభముగా అనుసరించగలడు. కనుక మొట్టమొదట అధ్యాపకుడు తెలివితేటలు కలిగిన ఒక శిల్పిగా రూపొందాలి. రెండవది విద్యార్థియొక్క జీవితము ఒక సుందరమైన పూల తీగవంటిది. ఇలాంటి సుందరమైన లతను సరైన రీతిగా తీర్చిదిద్ది అందచందములుగా నిల్పేటువంటి శక్తి సామర్థ్యములు కలిగిన తోటమాలిగా ఉండాలి అధ్యాపకుడు. ఎలాంటి మొక్కను ఎలాంటి రీతిగా మనము తీర్చిదిద్దాలి. అనేది ఒక తోటమాలికి మాత్రమే తెలుస్తుంది. అట్లు కాకుండా విలువైన అందమైన ఈ పూలలతను ఏదో ఒక ముండ్ల

sri sathyasai vachanamrutam

చెట్టునకు, ముండ్ల పొదలకు అందించుటకు ప్రయత్నించినప్పుడు దీనియొక్క అందము, దీనియొక్క విలువ కూడను వ్యర్థమవుతుంది. కనుక విద్యార్థులకు సక్రమమైన మార్గమును ప్రబోధించే నిమిత్తమై అధ్యాపకులు మొట్టమొదట ఆదర్శప్రాయులుగా నిలవాలి. అధ్యాపకులనగా యేమిటి? తన పాఠ్యగ్రంథములందున్న విషయములను మాత్రమే బోధించటము కాదు. విద్యలచేత విద్యార్థి ఏమాత్రము విలువనందుకోలేడు. ఈ చదువులతో బాటు నైతిక నడతలను, ఆధ్యాత్మిక తత్త్వమును దీనికి అతికించి బోధించటానికి ప్రయత్నించాలి. ఈ రెండూ లేకపోయిన కేవలము విద్యలతోనే విద్యార్థి రాణించలేడు. అనేక జన్మల నుండి కూడను తన చిత్తమునందు హత్తుకున్న దుస్సంస్కారములు అతనిని బాధిస్తూ ఉంటాయి. విద్యార్థి తన భావములనుగాని, తన ఊహలనుగాని బయటపెట్టి చెప్పలేడు. అతనియొక్క భావములను, అతనియొక్క నడతలను గుర్తించి మనమే సరిదిద్దటానికి ప్రయత్నించాలి. విద్యార్థియందు అనంతమైన శక్తి ఉంటున్నది. అట్టి శక్తిని సద్వినియోగపరచే నిమిత్తమై అధ్యాపకుడు ఆ విద్యార్థికి తోడుగా ఉంటుండాలి. మనము ఒక subjectను గూర్చి విద్యార్థికి బోధించే సమయము లోపల ఈ subject పైన ఈ విద్యార్థి యొక్క ఆకర్షణ యేరీతిగా ఉన్నది, ఏ రీతిగా తాను లక్ష్యము చేస్తున్నాడు అనే విషయాన్ని కూడను మనము గుర్తించాలి. నేను బోధించిన బోధనలను ఈ విద్యార్థి యెంతవరకు అర్థము చేసుకున్నాడు అనేదానిని గుర్తించటానికి ప్రయత్నించాలి.

కాని ఈనాటి అధ్యాపకులు సహజంగా తమ డ్యూటీని తాను చేసుకుపోతున్నారేగాని విద్యార్థుల యొక్క reaction యే విధముగా ఉంటున్నదనే విషయము గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. కనుక మొట్టమొదట విద్యార్థియొక్క ఆశయమును, విద్యార్థియొక్క అభీష్టమును, విద్యార్థియొక్క ఇష్టాన్ని మనము కొంతవరకు గుర్తించటానికి ప్రయత్నించాలి. మనము ఒక పాఠమును బోధించిన తరువాత ఎంతవరకు అర్థము చేసుకున్నాడని అప్పటికప్పుడే కొన్ని ప్రశ్నలు వేసి తగిన జవాబులు తీసుకోవాలి. ఈనాటి విద్యార్థులు కూడను కేవలము ఆ పరీక్షలయందు ప్యాసై తన పట్టము నందుకొని ఉద్యోగ నిమిత్తమై ప్రయత్నము చేసుకోటానికి పూనుకుంటాడు. ఒక డిగ్రీ తీసుకున్నంత మాత్రమున చాలదు. నిత్య జీవితము లోపల సత్యమైన భావములను ఈ విద్యార్థి ఆచరణలో పెట్టాలి.

srisathyasaivachanamrutam

విద్యార్థికి అధ్యాపకునికి సన్నిహిత సంబంధ బాంధవ్యము ఏర్పడాలి. అధ్యాపకులకు తమ తమ పుత్రులు కామ పుత్రులు కావచ్చును. అయినప్పటికి వారి అభివృద్ధి వారి ఉన్నత స్థితిని మనము ఏ విధముగా ఆశిస్తున్నామో కోరుతున్నామో దానికి తగిన కృషి సలుపుతున్నామో అదే విధముగానే ఈ ప్రేమ పుత్రులైన విద్యార్థి భవిష్యత్తును మనము దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యముగా అధ్యాపకులు తమ పుత్రులకు ఏ విధమైన తర్ఫీదును అభివృద్ధి చేసుకుంటున్నారు అనే దానిని మన విద్యార్థులు చాలా గుర్తిస్తూ ఉంటారు. కనుక పాఠశాలయందు, సంస్థలయందు విద్యార్థులకు బోధించవలసిన విషయములన్నియు కూడను మొట్టమొదట ఇంటి యందు తమ బిడ్డలకు బోధించటానికి ప్రయత్నించాలి. కామ పుత్రులైన తమ పుత్రులకే ఉత్తమ భావాలు బోధించలేని అశక్తులైన అధ్యాపకులు మిగతా పుత్రులకు ఏరీతిగా బోధించగలరు. విద్యార్థుల యొక్క తెలివితేటలు, మేధాశక్తి చాలా పెరిగిపోతున్నాది. మన బిడ్డలపైన ఆ విద్యార్థుల దృష్టి ప్రసరిస్తుంటాది. మన ముందు నోరు తెరచి చెప్పలేరుకాని తమ బిడ్డను ఆ రీతిగా పెట్టుకొని మమ్మల్ని ఆ రీతిగా ఉండమని బోధించటానికి ఏ విధముగా అధికారము ఉన్నదని తమలో తాము ఊహిస్తూ ఉంటారు విద్యార్థులు. కనుక ఈనాడు తమ బిడ్డలను చక్క చేసుకొని బయట బిడ్డలను కూడను చక్కచేయటానికి తగిన ప్రయత్నము చేయటమే సరియైన అధికారము అధ్యాపకులకు.

బోధించే సమయమందే వారిని దృష్టి పెట్టి చూడటం కాదు. తదుపరికూడను వారి ప్రవర్తన వారి నడత ఏ విధముగా ఉన్నదని మనము జాగ్రత్త పరచుకోవాలి. ఏవేవో మన ఉద్యోగ నిమిత్తమై మనము వచ్చేసినాము వీరి బాధ్యత నాకెందుకు అని మాత్రం ఎవరు అలక్ష్యం చేస్తారో వారు సరైన అధ్యాపకులు కాదు. నీవు కూడా ఒక విద్యార్థిగా ఉండేవాడవని గుర్తించుకోవాలి. నీవు విద్యార్థిగా ఉంటున్నప్పుడు అధ్యాపకుల విషయము లోపల నీవు ఏరీతిగా గమనిస్తూ విచారిస్తూ గుర్తిస్తూ ఉండినావో అదేరీతిగా ఈనాడు విద్యార్థి కూడను నీ విషయములో అంత గుర్తిస్తూ గమనిస్తూ ఉంటాడనేది మనము మరువరాదు. విద్యార్థులు మన ఎదుటగా నోరు తెరచి చెప్పటం లేదని భావించుకోవచ్చునుగాని వారి హృదయాలలో కూడ నీపైన ఈ విధమైన భావములు రాకూడదు. నీ విషయములో పరిపూర్ణమైన విశ్వాసము సాధించిన విద్యార్థులునిన్ను ఎక్కడ ఉండినప్పటికిని గౌరవిస్తూ ఉంటారు. కానీ అట్లు నీవు ఆదర్శ

sri sathyasai vahini

ప్రాయుడుగా రూపొందకుండినప్పుడు నీ ఎదుట మాత్రమే గౌరవిస్తారుగాని నీ వెనుక నిన్ను ఏ మాత్రము గౌరవించలేరు. కనుక అధ్యాపకులు సర్వత్ర గౌరవనీయులుగా ఉంటుండాలి. ఇట్టి గౌరవమును మనము అందుకోవలెనంటే మనము ఆచరణ రూపమైన ప్రబోధలు మనము చెయ్యాలి. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదర్శప్రాయుడుగా రూపొందాలి. దేశమంతా విద్యార్థులపై ఆధారపడి ఉంటున్నది. ఏ ఉద్యోగములో ప్రవేశించినప్పటికిని విద్య అవసరము. కనుక విద్యావిధానములో పెడమార్గము పట్టిన దేశమంతను పెడమార్గము పడుతుంది. కనుక అట్టి విద్యార్థులను తీర్చిదిద్దే నిమిత్తము మనము ఈ సంస్థను స్థాపించినాముగానీ కేవలము ఎన్నో వందల యూనివర్సిటీలు ఉండినప్పటికిని మనము దీనిని ప్రత్యేకముగా స్థాపించటములో అంతరార్థము ఏమిటి.

**మన సంస్థ విశిష్టతను గ్రహించండి**

అధ్యాపకులారా! ఈ దృష్టిని మీరు మనసు యందుంచుకొని మనది ఒక ప్రత్యేకమైన శిక్షణా మందిరముగా మీరు భావించాలి. విద్యార్థుల నుండి మనము ఏ విధమైన ఫలితమును ఆశించటము లేదు. అయితే ఉత్తమ ఆదర్శప్రాయులుగా రూపొందాలని ఆశిస్తున్నాము. మన యొక్క విద్యా సంస్థ నుండి వెలువడిన విద్యార్థులు ఆదర్శమూర్తులుగా రూపొందాలి. ప్రపంచము కూడను మన విద్యాసంస్థను అనేక నేత్రములతో గమనిస్తున్నారు. కనుక మన అధ్యాపకులకు గౌరవము కావాలి. విద్యార్థులు ఉన్నత ఆదర్శ పురుషులుగా రూపొందాలి. విద్యార్థులయొక్క భవిష్యత్తును, విద్యార్థుల యొక్క నడతను బట్టే అధ్యాపకులకు చక్కని గౌరవము వస్తుంది లేక అపకీర్తి వస్తుంది. కనుక విద్యార్థుల మంచి చెడ్డలన్ని అధ్యాపకులయొక్క బోధలపైన ఆధారపడి ఉంటున్నవి.

ఇంతేకాక అధ్యాపకులు మన సంస్థలోపల ప్రత్యేకించి గమనించవలసిన విషయములుంటున్నాయి. క్లాసుకు ఏ విధముగా పిల్లలు అటెండ్ అవుతున్నారు క్లాసులో ఈ బోధల లోపల ఏ విధమైన reaction కలుగుతున్నాది. ఈ చిన్న చిన్న విషయల్నికూడను అత్యవసరముగా గమనించాలి. వారు శ్రద్ధా భక్తులతో గమనిస్తున్నారా లేక అలక్ష్యముతో మన పాఠములు వింటున్నారా అనే విషయములో కూడను మీరు జాగ్రత్తగా ఉండాలి. ఆ విద్యార్థులకు

sri sathyasai vachanamrutam

అలక్ష్యము కలగటానికి కారణము ఏమిటని మీరు యోచించాలి. మీ బోధనలచేత ఆ పిల్లల హృదయాలు రంజింప చేయటం లేదా ఇంకేవిధమైన కారణము చేత వీరు ఆ విధంగా ఉన్నారు అనే విషయమునుకూడను మీరు గమనించాలి. నా సమయమును, నీ వ్యక్తిత్వమును చూచుకుంటే ప్రయోజనము లేదు. నీవు ఇక్కడ appoint కావటం ఎవరి కోసం విద్యార్థుల కోసం. కనుక విద్యార్థులయొక్క ప్రవర్తన, విద్యార్థులయొక్క reaction దృష్టియందు ఉంచుకోవాలి. వారి ఉపయోగకరముగను, ఉల్లాస కరముగను, అనుకూలవంతముగను, ఆనందవంతముగను లేనటువంటి టీచింగ్ దేని కోసము. కనుక పిల్లలకు యేమైనా అర్థము కాకపోతే రెండవ పర్యాయం అడిగిన సరియైన అర్థమును మనము ప్రబోధించాలి. ప్రతి చిన్న విషయములో కూడను ఈ discipline ను సమత్వంగా ఊహించాలి. మీ మీ subjectsలో మీరు ఆరి తేరినవారుగా ఉండవచ్చును. మా subjectలో ఈ విద్యార్థి చాలా బాగుంటున్నాడని ఊహించవచ్చును.

### క్రమశిక్షణ నా సబ్జక్ట్

కాని స్వామికి కూడను ఒక subject ఉంటున్నాది. స్వామి subject discipline. ఆ discipline లోపల సరైన మార్పు లేకపోతే యింక ఏ subject లోపల marks వచ్చినప్పటికి ఇది ఉత్తమమైన డిగ్రీ కాదు. ఒక master maths masterగా ఉండవచ్చు. chemistry masterగా ఉండవచ్చు. ఇంకే విధమైన మాస్టర్స్‌గా వుండవచ్చును వారి వారి subectsను మాత్రము వారు గుర్తించటానికి ప్రయత్నించకూడదు. వారి subjects లోపల కొంతవరకు స్వామి subject చేర్చుకోవాలి. నా subjectలో వినే వ్యక్తి స్వామి subjectలో ఏ రీతిగా ఉన్నాడనేది గమనించాలి. తక్షణమే ఆ subjectలో వారు సరిగా ప్రవర్తించకుండా ఉండినప్పుడు నా subject పైన చేయటానికి concentration ప్రయత్నించాలి. పిచ్చివాడా ఈ subject యేదో లోకరీతిగా వస్తుండాది. కాని discipline అనే subject జీవితానికే ఆధారమైనదని బోధించాలి. ఈ subject లోపల అధ్యాపకులు students ఏవిధంగా కూడను కించ పరచటానికి ప్రయత్నించకూడదు. అన్నింటియందు ఒకు standard చక్కగా ఉంటుండాలి. ఆ standard ఏమైనా కొంతవరకు చలించెనా

srisathyasaivachanamrutam

ఇంక ప్రయోజనము లేదు. ఒక చిన్న ఉదాహరణము. పిల్లలకు ఒక పరీక్ష పేపరు అందిస్తున్నాము. question paper M.A., M.Sc., M.Com లేక M.B.A ఇలాంటి విద్యార్థులుంటారు. తన subjectకి తగిన ప్రశ్నలుగా ఉన్నాయో తనకంటె ఇంకా తక్కువ అయినవిగా ఉన్నాయా అని కూడను మనము చక్కగా గుర్తించాలి. ఇప్పుడు M.Com పిల్లలకు B.Com questions యిస్తే వారు సులభముగా రాసేస్తారు. కనుక ఇంట్లో మంచి మార్కులు వచ్చాయనుకుంటే standard చాలా తక్కువ అయిపోయింది. కనుక M.Com పిల్లలకు M.Com subjectకు తగిన questions ఇవ్వాలి. కాని కొంతమంది టీచర్సు ఆ standardsని చక్కగా గమనించటం లేదు. ఆన్సరు మంచిగా ఉండవచ్చును. ఆన్సరుకు తగిన మార్కులు మనం ఇయ్యవచ్చును. దానికి దానికి సరిగా ఉంటున్నాయిగాని question మాత్రము తప్పుగా ఉంటున్నాది. ఈ యొక్క standard ఏ మాత్రము కూడను మనము తగ్గించకూడదు. ఇంకా కొన్ని విషయములు. ఇప్పుడు మన విద్యాసంస్థలో మూడు semesterగా వుంటున్నాయి. మొదటి semesterలో 4subjects తిరిగి రెండవ semesterలో 4subjects యిస్తున్నాము. మరల 3rd semesterలో మరి 4subjects యిస్తున్నాము. అయితే ఈనాటి పద్ధతి ఎలా ఉందంటే semesters నిమిత్తమై చదువుతున్నారు. ఈ 1st semester లోపల ఏ subject వుందో దానిని చక్కగా కంఠస్థము చేస్తారు. కాని 2nd semesterకు వచ్చేటప్పటికి 1st semester subjects మర్చిపోతున్నారు. అక్కడ questionకి semesterకి వేరేగా వుంటాయి. మరల 3rd semester వచ్చేటప్పటి 2nd semester question anwsers మరచిపోతున్నారు. ఒక semester నుండి ఒక semesterకి పోయేటప్పటికి question, anwsers మరచిపోతుంటే ఇంక ఈ పిల్లలు దేశమునకు ఏమి ఉపయోగపడతారు.

కనుక ఈ ఉపాధ్యాయులు ఏమి చేయాలంటే 2nd semesterకి 3rd semesterకి మధ్యలో 2nd semesterకి 1st semester సంబంధించిన పరీక్ష పెట్టాలి. కానీ 3rd semesterకి ముందుగా ఈ మూడు semesterకి సంబంధించిన పేపరు కూడా ఒకటి ఇవ్వాలి. అప్పుడే పిల్లలు కూడను మూడింటిని తప్పనిసరిగా చదువుతారు. కనుక ఈ విధమైన దీంట్లో పిల్లలకు చక్కగా standard తీసుకొనిపోవాలి. ఈ విధముగా చాలామంది అధ్యాపకులు

sri sathyasai vachanamrutam

చేయటం లేదు. మీ అధ్యాపకులు కూడా ఇది సరియా కాదా అని చక్కగా యోచించవచ్చును. రైటు ఉంది. నా ఉద్దేశ్యమేమంటే ఒక semester నుండి మరొక semesterకి వస్తే మొదటి semester మరచిపోకుండా ఉండాలి. ఈ 12 subjects లోపల పిల్లకు చక్కని గుర్తింపు రావాలి. 3rd semester లోపల ప్యాసైనారంటే 2nd semesterలో పాస్ కాలేనివారు 3rd semesterలో ఏ విధముగా pass కాగలదు. అంతే కాకుండా కొన్ని కొన్ని ప్రశ్నల లోపల చాలామంది పిల్లలకు సరైన జవాబు తెలియకుండా ఉంటుంది. ఇది కేవలము పిల్లల దోషము కాదు. ఒకే subject లో చాలామంది పిల్లలకు అర్థంకాకపోతే ఆ subject teacher తక్షణమే ఆ విద్యార్థులకు సరైన రీతిలో అర్థమయ్యేటట్లు బోధించాలి. త్వరగా ముగించాలని అధ్యాపకులు చెప్తూ పోతుంటే కుదరదు. సిలబస్ తక్కువైనా ఫరవాలేదు. కాని దానిని చక్కగా పిల్లలకు అర్థమయ్యేరీతిగా బోధించాలి. సిలబస్ 6 నెలల్లో పూర్తి చేస్తే ఇంక 4 నెలలు ఉందే. కనుక నీ duty నీవు మాత్రం చేసుకుంటే ప్రయోజనం లేదు. నీ duty చెప్పటం మాత్రమే కాదు చేయించాలి అదే నీ duty. మధ్య మధ్య slip test అంతా పెడుతుంటారు. కానీ slip testలో సరిగాలేకపోతే వీరు ఎంతవరకు అర్థము చేసుకున్నారు ఎందుకోసం వీరు సరిగా అర్థం చేసుకోలేదు అనే విషయము అధ్యాపకులు చాలా యోచించాలి. మీరు చెప్పటం తప్పైందా వీరు వినటం తప్పైందా తనలో తాను సంప్రదించుకొని ఎవరి తప్పో గుర్తించటానికి ప్రయత్నించాలి.

**విద్యార్థులను గురువులు కనిపెట్టుకొని ఉండాలి**

ఇంతే కాకుండా మనము Question Bankని పెట్టుకున్నాం. అదేదో కొత్త వింత పాత రోత అన్నట్టుగా Question Bank ప్రారంభంలో ఆరంభ శూరత్వము జరిగిపోయింది కాని ఇప్పుడు తిరిగి దాని విషయము ఎవ్వరు ఎక్కువ యోచన చేయటం లేదు. కొత్త questionsని మనము develop ఏమాత్రము చేయటం లేదు. ఆ పాతవే మనము ఇస్తున్నాము. ఆ పాతదానికే మార్కులు తెచ్చుకుంటున్నారు. పాస్ చేస్తున్నారు. ఇది చాలా పొరపాటు. కొత్త కొత్త విషయాలు గురించి అధ్యాపకులు విద్యార్థులకు బోధించాలి. కనుక ఈ కొత్తరకమైన మార్గమును అవలంబించటానికి ప్రయత్నించాలి. ఇంతే కాకుండా మరికొన్ని

sri sathyasai vahini

విషయములు. పిల్లలకు కొన్ని రకములైన general Knowledge develop చేయించాలి. మనము కొన్ని లక్షలు పెట్టి కొన్ని మేగజైన్సు అంతా తెప్పిస్తున్నాము. ఈ మేగజైన్సు వల్ల పిల్లలకు ఏమైనా ఉపయోగము ఉంటుందా లేదా అనే విషయమును ఆయా ప్రొఫెసర్సు యోచించాలి. ఇప్పుడు ఒక విషయము M.B.A పిల్లలు ఉంటున్నారు. వీరికి కొన్ని ప్రోజక్ట్సు సంబంధించిన కొన్ని కోర్సులంతా ఉంటున్నాయి. ఈ Projectకు సంబంధించిన కోర్సు మేగజైన్సు చదువుతే వారికి అర్థమవుతుంది. Text booksలో ఉండిన దానికంటె మేగజైన్సు లోపల వారు ఎక్కువ అభివృద్ధి గావించుకోవచ్చును విచారణా శక్తిని. కానీ ఆ మేగజైన్సు పిల్లలు చూస్తున్నారా లేదా అనేది అధ్యాపకులు గమనించటం లేదు. ఈ మేగజైన్సులో వచ్చినది వీరు question రూపములో ఇవ్వటము లేదు. తద్వారా వారు కేవలము ప్రోజక్టులో ఉన్నత స్థితిని పొందటం లేదు. కనుక ఈ అధ్యాపకులుగా ఉండినవారు ప్రతి విషయమునందు కూడను చాలా జాగ్రత్తగా ఉండి మేగజైన్సు చదువుతున్నారా లేదా గమనించాలి.

మన లైబ్రరీలో వున్న గ్రంథాలు ఎక్కడా లేవు. అన్నీ నూతనమైన గ్రంథములు. చాలా అవసరమైన గ్రంథములు ఉన్నాయి. కానీ పిల్లలు వాటిని తెరచి చూడటం లేదు. అసలు టీచర్సు కూడను ఎట్లా ఉన్నాయి ఏమి ఉన్నాయి అని చూడటం లేదు. నిజముగా వారు చూస్తే Indian Institue of science కి పోయి పుస్తకాలు తెచ్చుకో అని ఎందుకు బోధిస్తారు? వారు ఎందుకు బయటకు పోవాలి. వారు నిజముగా శ్రద్ధ తీసుకుని, కాలము తీసుకుని చక్కగా ఏయే బుక్కులు ఉంటున్నాయో ఏయే రీతిగా బోధించాలి అనే విచారణా శక్తి వారికి తక్కువగా ఉంటున్నది. మనకు అవసరమైనవి ఏమైనా తెచ్చుకోండి నేను ఏమాత్రము అభ్యంతరము చెప్పను. ఉన్న దానిని అలక్ష్యము చేస్తున్నారు. అదే ఒక పెద్ద కష్టము.

మీకు పోయిన గురువారము కూడా చెప్పాను. మానవుని అశాంతి మూలకారణము ఏమిటని. ఉన్న దానిని అనుభవించటము లేదు. లేని దానికోసం నిరాశపడుతున్నాడు. ఈ రెండింటి వల్లనే వారు అశాంతిని పొందుతున్నారు. కనుక లేని దానిని ఆశించటము ఎందుకు. ఉన్న దానిని లక్ష్యము చేయి. నీ లైబ్రరీ లోపల నీకు కావలసిన గ్రంథాలంతా ఉన్నాయి. చదవండి కాలము ఎందుకు వ్యర్థము చెయ్యాలి. ఫలాని ఫలాని బుక్కు చదవాలని అధ్యాపకులు

వారిని శాసించాలి. కేవలము టైములేనప్పుడు, క్లాసులేనప్పుడు లైబ్రరీకి పోయి కూర్చోండి. లైబ్రరీకి పోయి ఏమి చెయ్యాలి? ఫలాన books చదవండి అని అధ్యాపకుడు తమ తమ subjectsకు సంబంధించిన books పేర్లు వారికి చెప్పాలి. తిరిగి రెండవ దినము question వెయ్యాలి. ఏ బుక్ చదివావు అని bookలో వున్న questions వేస్తే అప్పుడు వాడు చదివాడా లేదా అని గుర్తించుకోవచ్చు.

నిజంగా మనలో ఉండవలసిన దేమంటే విద్యార్థులను ఎక్కువ అభివృద్ధి చేసే భావాలు మనలో రావాలి. ఆ భావమే ఉంటే ఎంతవరకునైనా మీరు బాగుపడతారు. మన ఈ విద్యాసంస్థ నుండి ఆదర్శవంతులైన విద్యార్థులను మనం బయటకు పంపాలి అనే ప్రతిజ్ఞ వారిలో ఉండాలి. ఇంతే కాకుండా కొంతమంది Ph.D shoclars ఉంటారు. వారికే సమయంలో ఏ రీతిగా ఏ subject పైన మనం guide చెయ్యాలి అనే విషయం కూడా మీరు గుర్తించుకొని ఒక time table పెట్టుకోవాలి. ఈ time table యేమాత్రం లేదు. ఎప్పుడో వచ్చే student అయితే ఆ తర్వాతరా ఫో అనేది ఒక time ఇచ్చేది దానిలో యేవో కొన్ని మాత్రమే answer చేసేది. ఈ విధంగా ఉంటేవారు సకాలంలో ఈ Ph.D చేయలేరు. ఒక time table ప్రతి దానికి కూడను మనం ఒక నిర్ణయం చేసుకోవాలి Ph.D scholarsకి ఈ time table, general classesకి అంతా ఈ time table అని ఈరకంగా పెట్టుకుంటే చక్కగా గడియారానికి కీ ఇచ్చినట్లు చక్కగా టక్ టక్ అని పోయి మన పనులు చేయవచ్చు. మన ఇష్టాఇష్టాలపై మనం ఆధారపడుతున్నాము కాని ఒక విధమైన శాసనం మనం ఆచరించటం లేదు. కనుక మన సంస్థలో ఈ విధంగా ఒక సిస్టమేటిక్‌గా మనం పని చేయాలి. ఒక విధమైన కాలనిర్ణయాన్ని మనం ఏమాత్రం నియమించుకోకూడదు. పిల్లలు ఎప్పుడొచ్చి అడిగినా దానికి జవాబు ఇవ్వటానికి మనం సిద్ధంగా ఉండాలి. కారణమేమనగా ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విద్యార్థికి ఏవో doubts వస్తాయి. ఆ doubt వచ్చినప్పుడే అధ్యాపకుని అడిగి అది నివారణ చేసుకోవాలి. మరి కొంచెం కాలమిచ్చేటప్పటికి ఆ doubts వారు మరచిపోతారు. మరల క్రొత్త doubts అంతావారికి వస్తూ ఉంటాయి. ఇది బాల్యము. ఇది సహజము వారికి. కాని వారిపైన శ్రద్ధా భక్తులు పెట్టి అధ్యాపకులే దీనికి సరైన జాగ్రత్త చూపించాలి.

**పిల్లలను స్వంత బిడ్డలుగా భావించండి**

అధ్యాపకులారా! ఇందులో ఉండిన అధ్యాపకులందరు మంచివారే. అయినా తెలియకుండా కొన్ని కొన్ని పొరపాట్లు జరిగిపోతూ ఉంటాయి. కొంత శాంతము వహించి, అధికమైన టైము అయినప్పటికి నేను ఎక్కువటైము క్లాసెస్ తీసుకుంటున్నాననే దుర్భావం మనలో రాకుండా ఇది నా కర్తవ్యమనే రీతిగా ఆచరించాలి. వారానికి 20 గంటలు 25 గంటలు తీసుకుంటున్నాను అనే ఈ ప్రశ్నలే రాకూడదు అధ్యాపకునికి. అధ్యాపకుడు ఎందుకోసం ఉండాలి? విద్యార్థులకు సరైన రీతిలో బోధించుటకు. ఐతే బయట విద్యాసంస్థలలో ఈ విధమైన కట్టుబాట్లు ఉంటున్నాయి నిజమే. మీరు అన్నీ త్యాగం చేసి ఈ విద్యాసంస్థలో ప్రవేశించారు. ఇక్కడ కూడను ఈ విధమైన త్యాగం జరగాలి. ఏ నిముషంలో అయినా విద్యార్థులను ఆదుకునే రీతిలో అధ్యాపకులు ఉండాలి not now not now అని చెప్పిపోకూడదు. ఇది అధ్యాపకుడు చెప్పవలసిన answer కాదు. నీవు గురుస్థానంలో ఉంటున్నావు. వాడు శిష్యుని స్థానంలో ఉంటున్నాడు. ఇదే తత్ త్వం. తత్ అనేది ఉన్నతస్థానంలో ఉంది. త్వం అనేది క్రింది స్థాయిలో ఉంది. త్వ స్థానములో question వేస్తాడు. తత్ స్థానము నుండి answer ఇవ్వాలి. అదే తత్ త్వం అని అనేది. ఇదే గురువుయొక్క ప్రబోధము. ఇదే ఉపనిషత్తుల యొక్క బోధ. ఉప అనగా సమీపము. ని అనగా క్రింద. షత్ అనగా కూర్చో. అధ్యాపకుని క్రింద కూర్చోమని బోధించింది. క్రింద అనగా అధ్యాపకుడు కుర్చీపైన పిల్లవాడు క్రింద కూర్చోవటం కాదు. ఉన్నతస్థాయిలో నీవు కూర్చో. వినే స్థాయిలో student కూర్చుంటాడు. ఎత్తైన స్థానంలో అధ్యాపకుడు ఉండాలి. అదే ఉన్నతమైనదిగా పెట్టారు. కుర్చీపైన క్రింద కూర్చోటం కాదు. question వేసేవాడు క్రిందవాడు. answer చెప్పేవాడు పైవాడు. కనుక ఉన్నతమై స్థాయిలో వున్న అధ్యాపకుడు answer యివ్వటానికి ఎప్పుడు కూడా రెడీగా ఉండాలి.

కాని తెలిసికూడా దీనికి తగిన ఉత్సాహ ప్రోత్సాహములు ఇవ్వలేకపోతున్నాడు. బోధించే సమయంలో అనవసరమైన మాటలకు యేమాత్రం అవకాశం ఇవ్వరాదు. నీ subject గురించి ఆ క్లాసులో ఒక్క నిముషం కూడా వ్యర్థం కాకుండా చూసుకోవాలి. ఆ యొక్క subjectకి సంబంధించిన time 40 mts వుంటుంది. ఈ 40 mtsలో 20 mts తమ స్వవిషయాలే చెప్పుకుంటూ కూర్చుంటారు కొంతమంది. నేనింతమంది పిల్లలకు బోధించాను అని ఇవన్నీ

sri sathyasai vachanamrutam

పిల్లలకు ఎందుకు. ఈ విధంగా ఒక్క క్షణం కూడా వృథా చేయకూడదు. కనుక ఎవరు తమ స్వవిషయాలు ఏమాత్రం టీచింగ్‌లో ప్రవేశపెట్టకూడదు. నీయొక్క గొప్పతనమే నీ teachingలో ఉపయోగపెట్టు. ఈ విషయంకూడా అధ్యాపకులు చక్కగా గుర్తించాలి. ఒక్కొక్క క్లాసు 40 mts లేక 45 mts ఉంటుంది. దానిలో అనవసరం విషయాలు చెప్పి కాలం వ్యర్థము చేయరాదు. ఇంకేదైనా చర్చించవలసిన విషయం ఉంటే క్లాసులో మీరు చర్చించండి. ఏ నిముషానికి ఏ విధమైన సందేహము ఉందో అతన్ని నీ రూముకి పిల్చి మాట్లాడు. Individual doubts కోసం నీవు క్లాసులో మాట్లాడితే మిగతా పిల్లలకి కాలం వ్యర్థమైపోతుంది. ఈ విధంగా కాలం అధికంగా తీసుకుని అర్థంకాని పిల్లలుంటే వారికి చక్కగా వివరించి బోధించవచ్చు. కనుక ప్రతి విషయంలో తమ తమ స్వంత బిడ్డలవలె భావించి వీరిని సరైన రీతిలో తీర్చిదిద్దినప్పుడే మనయొక్క విషయం Institue కాని పిల్లల ఘనతగాని వీరియొక్క విశాలభావంగాని జగత్ వ్యాప్తి కాగలదు.

ఇంకా కొంతమంది అధ్యాపకులు వారికేమైనా అవసరం విషయాలలో పల రిజిస్ట్రార్, VCలకు Chits పంపిస్తుంటారు. కేవలం పంపటం మాత్రమే వారి కర్తవ్యం కాదు. రెండవ దినం reply కోసం సిద్ధంగా వుండాలి. Reply రాకపోతే వత్తిడి చేయండి తప్పులేదు. కాని అధ్యాపకులు అలా చేయటం లేదు. ఇది weakness యొక్క లక్ష్యణము మీ కర్తవ్యానికి విరుద్ధమైనది. దీనికెందుకు జవాబు రాలేదు. సార్! దీనికి జవాబు ఇవ్వాలి. ఇది నాకు అవసరము అని వత్తిడి చేయాలి. అది మీ కర్తవ్యము. రెండు వారాలక్రితం రిజిష్టారుకి నేను జవాబు వ్రాశాను స్వామీ! అంటే ప్రయోజనం ఏమిటి? కేవలం రిజిష్టారు జవాబివ్వలేదనే చూస్తావుగాని నీ వత్తిడి ఎంతమాత్రం ఉంది. నువ్వుకూడను సక్రమంగా అనుసరించాలి. అప్పుడే పైవారు కూడను దీనికి తగిన రీతిలో సిద్ధంగా ఉంటారు. మీద మీద వత్తిడి తెచ్చి పిల్లల క్షేమం కోసం ఎక్కువగా పాటుపడాలి.

**పిల్లల ప్రవర్తనను సరిదిద్దండి**

అధ్యాపకులారా! ఇవన్నీ మొత్తం మీద మీకు పిల్లలకు ఉన్న సంబంధము ఎక్కువ అవాలి. మీ గౌరవ ప్రతిష్ఠలు, విద్యార్థియొక్క శక్తి సామర్థ్యములు లోకమునకు వెల్లడిచెయ్యాలి. ఒక

srisathyasaivachanamrutam

చిన్న ఉదాహరణ. నిన్నటి దినం విశ్వనాథ్ అనే పిల్లవానికి వైవా జరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ నుండి ఒక ప్రొఫెసర్ వచ్చాడు. ఈ వైవా సంతృప్తిగా జరిగింది. ఈ వైవా విషయంలో Indian Institue నుండి వచ్చిన ప్రొఫెసర్ ఎంతో ఆనందించాడు. చాలా బాగా answer చేశావన్నాడు. ఈ answer చేయటానికి కారణము ప్రొఫెసర్, విద్యార్థియొక్క శక్తిసామర్థ్యము రెండూ కూడి ఉండినప్పుడే ఇది సరైన రీతిలో వుంటుంది. పిల్లవాడు సరిగా answer ఇవ్వటము వలన ఎవరికి వచ్చింది. గౌరవము? అధ్యాపకునికి వచ్చింది. నిజంగా వాడు సరిగా జవాబు ఇవ్వకుండా పోతే అధ్యాపకుని ఏమిటయ్యా ఇలాంటి పిచ్చి అధ్యాపకులంతా ఉన్నారు అని తన మనసులో దుర్భావం రావచ్చును. కాని కొంతమంది అధ్యాపకులు సక్రమంగా బోధించకుండా పిల్లవానిపై దోషములు వేస్తూ ఉంటారు. ఇది సరియైన జవాబు కాదు. ఆ పిల్లవానిపై దోషము వేయటం తమ దోషమే. ఎవరు ఇంకొకరిపై దోషం వేస్తారు? ఆడేది చేతకానప్పుడు డోలు వానిపై అరుస్తారుట. విద్యార్థులపైన దోషం వేయటం ఏమాత్రం సమంజసం కాదు. కాని ఆ రకమైన స్థితికి తీసుకురా నీవు వత్తిడి చేస్తే ఆ పిల్లవాడు తప్పక అభివృద్ధికి రాగలడు. తాను చదవాలని, అభివృద్ధిలోకి రావాలని ఈ Ph.Dలో చేరాడు కాని ఇష్టమే లేకపోతే Ph.Dలో చేరే ఉండడు. అతని Intutionకు ఏదో కొంత భంగము కలిగింది. కనుకనే అతనికి డిప్రెషన్ ప్రారంభమైంది. తిరిగి నీవు పునరుద్ధరింపచేయాలి ఇంటరెస్టును. అప్పుడే ఆ పిల్లవాడు గొప్ప ఉత్సాహ ప్రోత్సాహములతో అభివృద్ధికి రాగలడు. కనుక అధ్యాపకులు తమయొక్క కాలమును, కర్మను, కర్తవ్యమును చక్కగా నిర్వర్తించాలి.

విద్యార్థులకు క్లాసులో ఎక్కువగా మాట్లాడకూడదని చెప్పాలి. subject గురించి మాత్రమే discuss చేయాలి. అనవసర విషయాలు మాట్లాడరాదు. క్లాసులయందు మాత్రమే కాదు బజారులందు, హాస్టలులో కాని ఎక్కడ సంచరించినా మాటలవకవకాశము ఇవ్వకూడదు. పిల్లలకు బోధించినప్పుడు, మనము కూడా ఇంటి నుండి కాలేజీకి వచ్చే సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడకూడదు. నీకు అవసరమైతే నీ క్వార్టర్సులో నీవు మాట్లాడు. నీ guest roomలో నీవు మాట్లాడు. కనుక మనం వారికి చెప్పి మనం చేయకుండా పోవటం వల్ల పిల్లలు మనలను గౌరవించరు. మనలను సరియైన రీతిలో గౌరవించాలని ఆశించినప్పుడు మొదట పిల్లలకు చెప్పింది మనం ఆచరణలో పెట్టాలి. తాను ఆచరించి పిల్లలకు చెప్పాలి.

sri sathyasai vahini

అధ్యాపకులారా! కేవలం బయటి సంస్థలవలె కాకుండా ఈ సంస్థను ఒక ప్రత్యేక సంస్థగా మీరు గుర్తించండి. ఎక్కడైనా camp పోయినా మీరు బెంగుళూరు పోయినా మన పిల్లలు ఏరీతిగా behave చేస్తున్నారు, discipline ఎంతవరకు follow చేస్తున్నారు, ఏ విధంగా వర్తిస్తున్నారు ఈ మూడింటిని మాత్రం తీసుకోవాలి. discipline, behaviour, manners ఈ మూడు ముఖ్యమైన subjects. అలాంటి దీంట్లో మనకంటికి కనిపించినప్పుడు లేక దీనిని సరైనరీతిగా చెవులకు విన్నప్పుడు తక్షణమే దానిపై చర్యతీసుకోవాలి. కాని ఆ విధంగా action తీసుకోటం లేదు. ఇది కేవలము అధ్యాపకుల యొక్క దోషమే. ఇంకొకటి. కొన్నికొన్ని projects లోపల visiting professors అని తెప్పించుకుంటున్నాము. ఈ visting proferssorsను తెచ్చుకొనే దాంట్లో మన V.C Registar కూడను కొంచెం యోచించాలి. కేవలము subjectsను గురించి చెప్పటానికే వస్తున్నారా లేక ఇంకేమైనా specialగా చెప్పటానికి వస్తున్నారా? subject గురించి చెప్పటానికైతే వారు అక్కరలేదు మనకు. దానిలో ఇంకేమైనా special lessons వుంటే మనము పిలువవచ్చు. ఆ వచ్చే వ్యక్తులను మొట్టమొదట మనము గుర్తించాలి. మన వాతావరణమునకు, మన పిల్లల behaviour కు, మన పిల్లల discipline కు అనుగుణమైన వారుగా వస్తున్నారా లేదా చూడాలి. అట్లులేని వారు వస్తే తిరిగి తన గౌరవమును తానే పాడుచేసుకొని పోతాడు. కనుక మనకు ఇష్టంగా ఉంటుంటే మన ఇష్టమును అనుసరించే వారిని ఇక్కడకు పిలిపించాలిగాని లేని వారిని మనము పిలిపించకూడదు. కొంతమంది వస్తుంటారు. పిచ్చి పిచ్చి news paper బుష్ కోట్లంతా వేసుకుని మన సంస్థకు వస్తున్నారంటే ఎలా? వారికి కూడా కొంత respect ఉండాలి. అది వారిలో ఒక mannersగా చూచుకోవాలి. అది గుర్తించటం లేదు. ఆ విధమైన వేషాలతో వస్తారు. మన పిల్లలకు ఒక విధమైన దృష్టి మార్పు చెందుతుంది. ప్రొఫెసర్లు ఇట్లా ఉంటే మేము ఎందుకు ఇట్లా ఉండకూడదు అని ఒక భావము రావచ్చు.

బెంగుళూరులో ప్రాజక్టులోపల ఒక విషయము జరిగింది. వాడు గొప్పవాడు కావచ్చు. గొప్ప experience వున్న వ్యక్తి కావచ్చు. గొప్ప తెలివితేటలతో బోధించే వ్యక్తి కావచ్చు. కానీ మన పిల్లలయొక్క వాతావరణమునకు విరుద్ధముగా ఉంటే వారితో మనము యేమాత్రము

sri sathyasaivachanamrutam

allow చేయకూడదు. చెప్పటము great ఉండవచ్చు ఆ greatness behaviourలో ఉండాలి కదా. మంచి తీయని పాయసము ఒక పాత్రలో పోశాము పది రంధ్రములలో కారుతుంటే ఏ రంధ్రములో కారుతున్నా తీయదనమే రావాలి. నిజంగా great వాడైతే behaviour లోను greatness చూపించాలి. కనుక ఇలాంటి greatness మనకు అక్కరలేదు. మనకు అవసరమైనదాంట్లో మన వాతావరణము ఏమాత్రము కూడను చెరపకుండా ఉన్నవారిని ఇక్కడకు Invite చేయాలి. ఇలాంటి దానిని అధ్యాపకులు కొంతవరకు గుర్తించాలి. వారిని అడగాలి. ఇలాంటివారు ఎట్లాఉంటారు. వీరు సరియైన వారా కాదా అని గుర్తించుకొని కాలము తీసుకొని వారిని Invite చేయండి తప్పులేదు. మన పిల్లలందరికి చెప్పాను. నాయనా నీ ముఖమంతా కూడను చక్కగా పూర్ణచంద్రునివలె ప్రకాశిస్తూ ఉండాలని. మనలో వున్న greatness మన ముఖములో తేజస్సుగా రూపొందుతుంది. లోకములో కొన్ని కొన్ని రూపములు విరుద్ధముగా ఉంటుంటాయి. ఈనాడు ఆధునిక విద్యావిధానము లోపల కొన్ని అనర్థములు కూడను అర్థమైనవిగను లేక దోషములు కూడను మంచిగుణములుగాను రూపొందుతూ వస్తున్నాయి. కొంతమందికి ముఖములో యేవో కొన్ని కొన్ని దోషములుగా ఉంటుంటే అలాంటి వారంతా మీసాలు గడ్డాలు పెంచుకుంటారు. స్ఫోటకమో, మొట్టి సొట్టనో ఇంకే విధమైనటు వంటివో అప్పుడు వారు దానిని cover చేసుకునే కోసమని ఇవన్నీ పెంచుకుంటారు. కాని అది ఎవ్వరికి చెప్పరు. అది ఒక ఫ్యాషన్ అనుకొని ఈ అందరు గడ్డాలు పెంచుకుంటారు. దీన్ని మనము blindగా అనుసరించటం ఎంత తప్పో చూడండి

**సి.వి. రామన్ మన్సు చాలా గొప్పది**

ఒకానొక సమయము లోపల 15 సంవత్సరములకు పూర్వము Indian Institute of Scienceలో డైరక్టరుగా ఉన్నాడు భగవంతం. అప్పుడు నేను వారి ఇంటిలో ఉండినాను. Sri C.V. Raman వచ్చాడు. ఆయన ఇంచుమించు ప్రతి వారము బయటి దేశములకు పోయేవాడు. ఒక తూరి రష్యాపోయి వచ్చాడు. ఏమి రామన్ ఎలా ఉంటున్నది రష్యా లోపల వాతావరణము, మీ సైన్సు development విధంగా ఉంటున్నది అని అడిగాను. స్వామీ! ఈ తూరి రష్యా పోయినప్పుడు చాలామంది ఋషులను చూస్తిని అన్నాడు. ఏమి రష్యాలో

sri sathyasai vahini amrutam

ఏమిటి ఋషులు రావటము ఏమిటి ఇదంతా చాలా విచిత్రముగా ఉందే అని నేనన్నాను. మా సైంటిస్టులంతా పెద్ద పెద్ద గడ్డాలు అంతా పెంచేశారు. పెద్ద పెద్ద గోళ్లంతా పెంచేశారు చాలా dirtyగా ఉన్నారన్నాడు. దీనికి కారణం ఏమని అడిగాను. అక్కడ యేదో బాంబు పరిశోధనలు సలిపారు. ఆ గాలికి అందరి ముఖములపైనా బబుల్సుల మాదిరి వచ్చాయట. తద్వారా అందరు shave చేసుకోటానికి బాధ అయింది. అందరూ గడ్డాలు పెంచారట. ఇది తమ అనుకూలం కోసం పెంచారుగాని fashion కోసం పెంచినది కాదు.

C.V. Raman మహాతెలివితేటలు కలిగినవాడు. గొప్ప సైంటిస్టు అయినప్పటికిని తనలో ఉండిన discipline మాత్రము చాలా గొప్పది. అలాంటిది మనము ఆదర్శముగా తీసుకోవాలి. ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉన్నతమైన ఆదర్శములను గురించి ఒక ప్రోజక్టు లోపల చిన్న చిన్న పనులకంతా కావలసి వచ్చి పేపరులో ఎడ్వర్టైజ్ చేశారు. I.I.SCలో అందరు చాలామంది అప్లికేషన్సు వేసుకున్నారు పాపం. ఒక బీద విద్యార్థి కూడను అప్లికేషన్ వేసుకున్నాడు. దాంట్లో ఏమి వ్రాశారు ఛార్జీలు మాత్రము మేము ఇస్తాము కానీ మిగతావి మీరు చూచుకోవాలి లాడ్జింగు, బోర్డింగు మాకు సంబంధము లేదు అన్నారు. ఒక పిల్లవాడు ఏదో కష్టపడ్డాడు ఛార్జీలు తీసుకున్నాడు కష్టపడ్డాడు. వచ్చేశాడు. పై మేడ మీద ఇంటర్వ్యు జరుగుతున్నది. నేను వరండాలో కూర్చున్నాను. ఈ పిల్లలందరు పైకి పోతున్నారు వస్తున్నారు. ఈ పిల్లవాడు పోయినాడు. ఎంత భయమైందో లేక నెర్వస్‌నెస్ వచ్చిందో జవాబు సరిగా చెప్పలేకపోయాడు పాపం. ఈ ఇంటర్వ్యూ లోపల జవాబులు చెప్పకుండా ఉండినంత మాత్రమున వారు useless fellow అని మనము భావించరాదు. ఆ సమయము లోపల ఏ విధమైన మార్పు కలిగిందో పాపం. కానీ చాలామంది ఉత్తమ భావములు కల విద్యార్థులు ఉంటారు. నీవు అడిగిన questionకు సమాధానము చెప్పనంత మాత్రమున వాడేమీ పనికిరానివాడని భావించరాదు. నీవు work లోపల కొంతకాలము వానిని ప్రవేశపెట్టు. ఏరీతిగా చేస్తాడో చూడు. అది నేను ముందుగానే భగవంతమునకు చెప్పాను. సరే ఆ పిల్లవానికి స్థానము లేదని వెళ్ళిపొమ్మన్నాడు C.V. Raman. అతను పనిలోపల చాలా strict దయ లోపల చాలా దయ. disciplineలో గొప్ప discipline. ఈ మూడింటియందు చాలా గొప్పవాడే.

sri sathyasaivachanamrutam

సరే ఆ పిల్లవానిని వెళ్ళమని చెప్పాడు. క్రిందనున్న సెక్రట్రీని పిలచి ఈ పిల్లవానికి ఎంత ఛార్జి అయింది అంత ఇచ్చి పంపించమన్నాడు. ఆయన పది రూపాయలు యిచ్చాడు. కానీ ఆ పిల్లవాడు కరెక్టుగా చూచుకున్నాడు. 7-50 అయింది. ఇంక 2-50 ఉంది. తిరిగి ఆ రెండున్నర రూపాయలు చేతిలో పట్టుకొని వరండాలో కొన భాగంలో నిలబడి ఉన్నాడు. ఇంటర్వ్యూలంతా అయిపోయేటప్పటికి C.V. Raman క్రిందికి దిగాడు. వచ్చే టర్నింగులోపల తలుపు దగ్గర ఆ పిల్లవాడు నుంచున్నాడు. ఈ ఇంటర్వ్యూలు చేసిన వ్యక్తులకు కొంచెం విసుగు పుట్టింది పాపం. restlessగా ఉంటారు పాపం. ఆ సమయంలో C.V. Raman అతనిని చూస్తే చాలా కోపం వచ్చింది. నీకు లేదని చెప్పాను ఎందుకు ఇంకా కూర్చున్నావని గట్టిగా అరచి getout అన్నాడు. కాదు సర్ నాకు రెండున్నర రూపాయలు ఎక్కువ ఇచ్చారు దానిని వెనుకకు ఇవ్వటం కోసం కాచుకున్నాను. ఆ విధంగా నెమ్మదిగా పిల్లవాడు చేసేటప్పటికి C.V. Raman కండ్లలో నీరు కారినాయి. ఆ పిల్లవానిని దగ్గరకు పిలిచాడు. ఇలాంటి సత్యవంతుడు నాకు లభించాలి. నాయనా! రేపటి దినము నీకు appointment orders యిస్తాను రమ్మన్నాడు. చూడండి ఇలాంటి సత్యమార్గము ననుసరించిన వానికి ఇంటర్వ్యూలో జవాబులు సరిగా చెప్పకపోయినప్పటికి appointment order వచ్చింది.

ఈ C.V. Raman రాక పూర్వము నేను ఆ పిల్లవానికి చెబుతున్నాను. అది కేవలము ఆ పిల్లవాని తెలివితేటలు కాదు. నీకు ఎంతైంది ఖర్చు అన్నాను. ఏడున్నర రూపాయలైంది అన్నాడు. నీకెంత ఇచ్చారు అన్నాను. నాకు పది రూపాయలు ఇచ్చారు. ఆ రెండున్నర రూపాయలు వానికి ఇచ్చేయి నీకు ఉద్యోగము వస్తుంది అన్నాను. ఆ మాట C.V. Raman చెప్పేటప్పటికి పరుగెత్తి వచ్చి ఆ పిల్లవాడు నా కాళ్లపై పడ్డాడు. స్వామియొక్క ఆజ్ఞ ఎంత గొప్ప ఫలితమునందించింది అన్నాడు. అప్పటి నుంచి స్వామి ఏది చెబుతే అది చేస్తాను అనేవాడు. ఆ ప్రోజక్టు అయిపోయినా కూడను permanent గా అందులో ఉద్యోగము వచ్చేసింది. ప్రోజక్టు వారంతా ఒకటి రెండు సంవత్సరములు ఉద్యోగములిస్తారు తరువాత ఇవ్వరు. కనుక అధ్యాపకులు ఏరీతిగా ఉండాలంటే కొంతమంది ప్రొఫెసర్సు వస్తారు. నీవు అడిగిన ప్రశ్నలకు సరిగా జవాబులివ్వలేదు అన్నంత మాత్రమున వాడు కేవలము తెలివితేటలు లేనివానిగా మనము భావించరాదు. కొంచెము బలహీనత రావచ్చును. ఆ సమయమునకు జ్ఞాపకము

sri sathyasai vahini amrutam

రాకుండా పోవచ్చును. అంతమాత్రము చేత వ్యర్థునిగా భావించరాదు. శాంతముగా ఉండి వారికి తగిన ఉత్సాహప్రోత్సాహముల నందించటానికి ప్రయత్నించాలి.

## పిల్లలను చక్కగా తీర్చిదిద్దండి

అధ్యాపకులారా! ముఖ్యముగా ఈనాడు చెప్పవలసినది ఏమంటే disciplineకి తగినట్లుగా పిల్లలను తీర్చిదిద్దాలి. నేను ఈ విద్యావిధానములోపల interst ఉండి విద్యాసంస్థను స్థాపించ లేదు. ఈ విద్యార్థులు ఊరికే ఇక్కడకు రమ్మంటే రారు. తల్లితండ్రులు పంపరు. ఈ విద్యపైన ఆకర్షణ చూపించి వారిని ఎట్లైనా దగ్గరకు తెప్పించుకొని వారి ద్వారా లోకమును బాగు చెయ్యాలని ఉద్దేశ్యముతో నేను ఈ విద్యాసంస్థలు స్థాపించాను. కనుక ఈనాడు యువకులంతా మార్పుచెందితే దేశమంతా మార్పు చెందుతుంది. కనుక ఈ యువకుల లోపల ఎక్కువ కాలమును వినియోగపెట్టి వారిని సరియైన మార్గములో ప్రవర్తింపచేయటానికి తగినకృషి చేయాలి. మీరు కేవలము subject పైన మాత్రమే concentrate చేయకూడదు. ఈ concentration విద్యార్థులయొక్క ప్రవర్తనపైన ఎక్కువగా చేయాలి. బయట ఎట్లా ఉన్నారు. క్లాసులో ఎట్లా ఉంటున్నారు. వరండాలో ఎట్లా ఉంటున్నారు. హాస్టల్లో ఎట్లా ఉంటున్నారు. ఇవన్నీ సమన్వయముగా క్రోడీకరించుకోవాలి. ఈ విధమైన awareness అధ్యాపకుల లోపల ప్రవేశించాలి. అంతేకాకుండా స్వామికి ఏది ఇష్టము అని మీరు గుర్తించుకుంటారో దానిని మీ నిత్యజీవితములో ప్రవేశపెట్టాలి. ఒక చిన్న ఉదాహరణము. నా ఉద్దేశ్యము ఏమంటే ఏదైనా ఒక disciplineకి విరుద్ధముగా జరిగిందంటే నేను ఓర్చుకోలేను. ఏమైనా నేను ఇస్తాను. ఏమైనా చేస్తాను. కారణం ఏమంటే మన విద్యాసంస్థపైన ప్రపంచమంతా సహస్ర నేత్రాలతో ఉంటున్నాది. ఒక వ్యక్తి వల్ల Instituteకి చెడ్డపేరు రాకూడదు. మనలో దోషము ఉంటే చెడ్డపేరు వచ్చినా మనము ఏమాత్రం ఇది చేయనక్కర లేదు. లేనిదానికి దోషము ఎందుకు మనం తెప్పించుకోవాలి.

ఒక చిన్న ఉదాహరణము నీవు ఏమనుకోబోకు. ఇది ఉదాహరణము క్రిందనే చెబుతున్నాను. ప్రైమరీ స్కూలు లోపల తన బిడ్డలు చదువుతున్నారు. మొన్న హాలీడేస్ లోపల



sri sathyasai vachanamrutam

ఇంటికి తీసుకువెళ్ళారు. స్వామి ఆదర్శములు, స్వామి ఆశయములు ఎలాంటివని వాళ్ళకు తెలుసు. అతడు తిరిగి వచ్చేటప్పుడు స్వామి అంత జుట్టును పెట్టుకొని వచ్చేశాడు. ఈ విధంగా బయటకు వస్తే పాడు చేసి పెడుతున్నావు నీవు అని బాగాఅరిచాను. తన బిడ్డలనే తాను పాడుచేస్తే స్వామి ఆశయములు తెలిసికూడను ఇంక ఇతరులను ఏరీతిగా బాగు చేయగలడు ఇలాంటి అధ్యాపకుడు. నేను అప్పుడు పిలిచి చెప్పాను ఏమి టైఫాయిడ్ జ్వరం వచ్చిందా ఇంకేమైనా వచ్చిందా ఎందుకు ఈ విధమైన వేషములు వేసుకున్నావని. కనుక ఇలాంటి టీచర్సు కొంతమంది ఉంటున్నారు.

మొట్టమొదట తమ పిల్లలను సరియైన రీతిలోపల గుర్తించాలి. స్వామి సంస్థలలో ఏ ప్రవర్తనలో ఉండాలనే విషయమును అర్థము చేసుకోవాలి. ఇలాంటి వారు అధ్యాపకులైన ప్రయోజనము ఏమి? భక్తి భక్తి అంటే కేవలము స్వామిపైన ప్రేమ ఉన్నంతమాత్రమున కాదు. స్వామి ఆశయములను ఆచరణలో పెట్టినప్పుడే భక్తియొక్క సహజమైన స్వరూపము నిరూపిస్తుంది. నేను ఒక దినము పిల్లవానికి మూడు రూపాయలు ఇచ్చాను నీవు barber దగ్గరకు పోయిరారా అని. వానికి పాపం ఏమి అర్థము కాలేదు. చిన్న పిల్లవాడు వాడికి ఏమి అర్థమవుతుంది. ప్రతి ఒక్కరికి ఆ విధంగానే చేస్తూ ఉంటాను. పూర్వము భగవంతం కుమారుడు రాంబాబు అని ఆయన ఉండేవాడు. మన కాలేజీలో principalగా కొంతకాలము ఉండేవాడు. నాకు పరిశుద్ధము అంటే చాలా అవసరము. ప్రధానమైన గుర్తునాది. ఒకదినము tooth paste tooth brush తీసుకపోయి ఇచ్చాను. ఎందుకు స్వామీ అన్నాడు. చాలామంది బెంగుళూరులో ఉన్న పిల్లలకు తెలుసు. పాపం నీకు tooth paste brush కొనుక్కోటానికి డబ్బులేదు నేను యిస్తున్నాను తీసుకో అన్నాను. ఆయన పళ్ళు తోముకోవటం లేదు. ఎలాంటి వారికైనా నేను teach చేస్తూ ఉంటాను. కనుక ఈ విధమైన teaching చిన్నది పెద్దదని కాదు, కేవలం వేదాంతమనికాదు లేక ఆధ్యాత్మికమనిగానీ లౌకికమనిగాని కాదు అన్ని విషయములలో కూడా నేను టీచరే. ఈ రోజు 10 గంటలకు నేను ఇక్కడకు వస్తానన్నాను. 10 గంటలకు correctగా నేను వచ్చాను. ఒక్క నిముషము కొంచెం లేటుచేశాడు మా నరసింహన్ కార్లో ఏమన్నానో అడగండి. correctగా నేనుపోవాలి నీవు ముందు రావాలి ఒక నిముషం లేటు చేశావు ఇకపైన తీసుకువెళ్ళను అని చెప్పాను.

ఈనాడు మన భారతదేశమునకు chief election commissiner వచ్చాడు పేరిశాస్త్రి అని. ఆయన మొట్టమొదట త్వరగా పోవాలి. పాపం పోలీసు బందోబస్తు ఉంది. అది చాలా కష్టంగా ఉంది. అలాంటి వారిని త్వరగా పంపించటం మంచిదని మొట్టమొదట ఇంటర్వ్యూ వాళ్ల ఇద్దరికే ఇచ్చాను భార్యాభర్తలకు. ఇతను chief. ఇతనికి ఉన్న power మరెవరికి లేదు. ఎలక్షన్ లోపల తీసివేయవచ్చు, చేర్చవచ్చు. రెండు విధాలా శక్తి సామర్థ్యములు ఉన్నవాడు. అతను ఆంధ్రుడు. మంచి సంస్కారము కల ఇంటిలో పుట్టినవాడు. స్వామీ! నాలో ఏమైనా లోట్లు ఉంటే చెప్పాలి అన్నాడు. నేను చాలా responsibilityతో ఉంటున్నాను. స్వామి ఆశీర్వాదము కావాలని సహజంగా అడుగుతుంటారు. నాకు పెద్ద చిన్న రెండూ లేవు. ఎవరినైనా దోషము ఉంటే గట్టిగా చెప్పేస్తాను చెప్పాను. ఒక అర్థగంట బాగా తిట్టినాను. నీ హోదాకు నీ సంస్కారమునకు, నీ కుటుంబమునకు ఉండిన స్థితిలో నీవు ఏరీతిగా ప్రవర్తిస్తున్నావు. కుటుంబము పేరును పాడుచేయకూడదు. నీవు శుద్ధ బ్రాహ్మణుల ఇంట పుట్టినావు. ఉద్యోగము ఉన్నత ఉద్యోగము. దీనికి తగినట్టుగా నీవు ప్రవర్తించాలి. దీనికి విరుద్ధముగా ఉంటున్నావు అనేటప్పటికి భార్యాభర్తలు ఇద్దరు గుర్తించుకొని ఈ దోషములు ఇంక ఏ నాటికి చేయమన్నారు. అప్పుడు తాను ఒక్కమాట చెప్పాడు. లోకములో అనేకమంది సన్యాసులు, సాధువులు, కాషాయ వస్త్రములు వేసుకున్న వారిని చూచాను. కేవలము సాధు వేషము వేసుకున్న సాక్షాత divinity మీరు అన్నాడాయన. ఎవరు హోదాలోవున్న నన్ను అనేటువంటివారు లేరు. అందరు వాళ్లకు నమస్కారములు చేస్తూ గౌరవించే వారే ఉంటారు. నేను గౌరవిస్తాను. మంచిని గౌరవిస్తాను. మంచికి దాసుడనై పోతాను. కొంచెం దోషముంటే దుర్వాసుడనే అయిపోతాను. ఎందుకంటే కావలసిన అవసరం. అది నా కోసం కాదు. సంస్థను ఉద్ధరించే కోసమని. దేశమునకు ఆదర్శము నిరూపించే కోసమని. ఆ విధముగా నేను గట్టిగా లేకపోతే వీళ్లందరు పూర్తి చెడిపోతారు. అప్పుడు చెప్పాను శాస్త్రీ నీ అధికారము నీకు ఉండవచ్చును కానీ నా అధికారము నాది. అధికారము ఉండేవాడు తప్పు చేస్తే వానిని దండించేటువంటి ఇదిగా ఉంటుండాలి. నీవు నా దగ్గరకు వచ్చావు నేను గురువు. నీవు శిష్యుడు. నేను ఇంటికి వస్తే నీవు యజమానివి నేను నీ ఇంటికి వచ్చి అతిథిని. నీవు ఇప్పుడు అతిథివి. నేను యజమానిని. దీనికి తగినట్టుగా నడచుకోవాలి అన్నాను. శిరసా వహించి నడుచుకుంటానన్నాడు. అనగా honestలోపలనే

srisathyasaivachanamrutam

ఘనత అభివృద్ధి అవుతుంది.

**నీతి, నిజాయితీలు అవసరము**

కనుక ఈనాడు మన అధ్యాపకులందరు honest అనేది నేర్చుకోవాలి. నీ స్థానములో నీవు ఉంటుండు. నీ గౌరవము నీవు అందుకో. నీ విద్యార్థులకు అందించవలసినది నీవు అందించు. దీంట్లో మాత్రం కాయమును, కర్మను అపవిత్రం చేసుకుంటే ఈ దోషం నీది. కనుక మొట్టమొదట మన విద్యార్థులను తీర్చిదిద్దే నిమిత్తమై వారు కాలమునకు క్లాసులకు వస్తున్నారా లేదా, క్లాసులో నోట్సులు వ్రాసుకుంటున్నారా లేదా చక్కగా శ్రవణం చేస్తున్నారా లేదా దీనికి తగిన response వస్తున్నాదా లేదా ఇవన్నీ అధ్యాపకులు గుర్తించాలి. ఈ పరీక్షల విషయములో మాత్రము చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇతరులు ఎవరు లేరు. అధ్యాపకులు ఉంటున్నారు కనుక నేను చెబుతున్నాను. గడచిన పరీక్షల లోపల 1st M.B.A పిల్లలందరు A gradeలో వచ్చారు. ఎలా వచ్చారు. దీనికి ఏ మాత్రము సరైన ఆధారము లేదు. ఈ marks ఇచ్చేదానిలో చాలా correctగా యివ్వాలి. నీ దయా దాక్షిణ్యములు ఏమాత్రము చూపకూడదు. నీ దయ చూపించినావంటే నా Institue గౌరవము పోతుంది. వ్రాసిన దానికి తగినట్టుగా ఇవ్వండి. పిల్లలకు నేను ఫేలౌతాననే పిల్లలకు A grade వచ్చిందంటే వాళ్లకెంత ఇదిగా ఉంటుంది. ఈ M.B.A ఏమీ విలువలేనిదా అనే దీంట్లో వారు ఊహలు ప్రారంభము కావచ్చును. ఈ పిల్లలతో నేను కొడైకెనాల్‌లో విచారించాను. స్వామి ఈ తూరి నేను ఫేలైపోతాను పదో పన్నెండో వస్తుంది అని చెప్పే పిల్లలకు A grade వచ్చేటప్పటికి వారికే ఆశ్చర్యమై పోయింది. నీ జవాబు ఎలా వుందంటే questionకి తగిన జవాబు ఇచ్చారు దానివలన marks ఇచ్చామని చెబుతున్నారు. అది కరక్టు అయితే ఈ 1st M.B.Aకి తగిన questions ఇవ్వలేదు. చాలా low classవి ఇచ్చారు. ఆ స్థాయికి తగిన questions ఇవ్వాలి. అప్పుడే వాని శక్తి సామర్థ్యములు సాధించాలి. ఈనాడు 1st yearలో మార్కులు ఇస్తే 2nd yearలో వారు పూర్తి వ్యర్థమైపోతారు. వారికి ఏ విధమైన భయము ఉండదు. ఈజీగా మార్కులు వస్తున్నాయని వారు తెలుసుకుంటారు. కనుక ఈ విధముగా మార్కులు ఇచ్చేదాంట్లో లూజ్ ఉండకూడదు. questions ఆ స్థాయికి తగిన విధంగా ఇవ్వాలి.

sri sathyasai vachanamrutam

ఆ standardకు తగిన విధంగా ఉండాలి. ఆ marks కూడను అట్లే ఉండాలి. marks చాలా మంది grace marks క్రింద ఇస్తున్నారు. మీ grace మాకేమీ అక్కరలేదు. నీ grace బోధించే దాంట్లో రూపొందించండి. అంతేగానీ teachingలో లేకుండా marksలో మాత్రం ఇచ్చేస్తే ఇది పిల్లలకు cheat చేసినట్లవుతుంది. బోధించే దాంట్లో special grace ఎంతైనా అందించు.

మార్కు మాత్రం అతి జాగ్రత్తగా ఉంటుండాలి. నా ఉద్దేశ్యము ఏమంటే తిరిగి ఈ విధముగా మార్కులు ఇస్తే తిరిగి specialగా ఎవరినైనా పిలిపించి check చేయించవలసి వస్తుంది. ఆ విధమైన స్థాయికి మీరు తెచ్చుకోకుండా చూడండి. మన Instituteకి తగిన గౌరవము, అధ్యాపకులకు తగిన గౌరవము, విద్యార్థులకు తగిన గౌరవము మనము కాపాడుకోవాలి. ముగ్గురి గౌరవము మనము కాపాడుకోవాలి. questions చక్కగా బోధించిన దాంట్లోనే ఇవ్వండి తప్పు లేదు. వాళ్లకు సులభముగా ఉండాలని వాళ్లు easyగా pass కావాలని ఆ యొక్క దీని లోపల 100% ప్యాసైనారని పేరు ప్రతిష్ఠలు మనకు అక్కరలేదు. standard దిగజారకుండా చూచుకోవాలి. ఈ విధముగా ఎవరెవరి subject లోపల తగిన రీతిగా మీరు జాగ్రత్తను వహించి questions ఇవ్వటము లోపల దీనికి marks ఇవ్వటము లోపల సరియైన రీతిగా పిల్లలకు మర్చిపోకుండా వుండే పద్ధతిని మీరు గుర్తించాలి.

**కాలము వ్యర్థము చేయకండి**

ఇంకొకటి అందరు ఉండినారు కనుక చెప్పవలసి వచ్చింది. కొన్ని కొన్ని మీకు అవసరమైన విషయములు ఉంటుంటే మీరు Registrasకు VCకి రాస్తూ నాకు ఒక కాపీ పంపిస్తూ ఉండండి. Registras VC నుండి information రాదు. నేను ఏ రీతిగా నీ పని చేసిపెట్టారు. మీరు complaint చేస్తే Registras సరైన జవాబు ఇవ్వాలి సరియైన పనికి పూనుకోవాలి. పూర్వము రెండు నెలల లోపల ఈ computer విషయంలో చాలా గొడవ చేశారు. లక్షలకు పెట్టి ఇన్ని విధాల చేసుకుంటే ఏమి లాభము ఉంటుంది. పిల్లల కాలము వ్యర్థమై పోతుంది. కారణము ఏమంటే మేము వారికి తెలిపినామని వారు వీరికి మేము తెలిపినామని ఈ విధముగా చెబుతుంటే ప్రయోజనము లేదు. ఎప్పటి పని అప్పుడు చెయ్యాలి.

sri sathyasai vachanamrutam

ఉండేది రెండు కాలేజీలు మనకు. ఈ రెండు కాలేజీలను బాధ్యతగా మనం చూచుకోలేకపోతే ఇంక మనము పెద్ద పెద్ద దానిని యేరీతిగా చూచుకోగలరు. ప్రతి ఒక్కటి స్వామి చూచుకోవాలంటే ఇది సాధ్యము కాదు. అయితే ఒక్కటి మాత్రం మీరు గుర్తించాలి. మీరు నేడు ఉండవచ్చు రేపు పోవచ్చు నాకు తప్పింది కాదు. కనుక నేను ఇంత feel చేయవలసి వస్తున్నాది. పిల్లల యోగక్షేమమును దృష్టి యందుంచుకొని వారి శ్రేయస్సును మీరు కోరి ప్రవర్తించాలి. వారి ప్రేయస్సు కోసం పాటు పడకండి. ప్రేయస్సుగా వాళ్ల ఇష్టమును మాత్రమే మీరు అనుసరించటము అట్లు కాదు వారి శ్రేయస్సును మీరు దృష్టిలో పెట్టుకోవాలి. హితాన్ని శ్రేయస్సును చెప్పేవాడే గురువు. అంతేగాని వాళ్ల ఇష్టాన్ని గురించి చెబుతూ పోతుంటే మనం చెడగొట్టిన వారమవుతాము. వారి హితమును గురించి ఆలోచించాలి.

అన్నింటికంటె ముఖ్యముగా మనము ఈ పని చేస్తే స్వామికి ఇష్టమా కాదా నేను ఇప్పుడు చేస్తున్నది స్వామికి ఇష్టమా కాదా అని స్వామి ఆశయములను దృష్టిలో పెట్టుకొని చెయ్యండి అది బాగుపడుతుంది. ఇది కేవలము నా స్వార్థము నిమిత్తమై నేను కోరేటువంటిది కాదు. పిల్లల శ్రేయస్సుకే నేను కోరుతున్నాను. పిల్లల యొక్క నడతల యందుగాని పిల్లల behaviour నందుగాని. పిల్లల manners యందుగాని చక్కగా ఉంటే లోకము అంతా ఎంతో ఆదర్శముగా ఉంటుంది. కనుక మీరు గొప్ప విశాలమైన భావము తీసుకోండి. అప్పుడే మన Institue ఘనత కూడను లోకానికి గుర్తించటానికి వీలవుతుంది. శాస్త్రి వచ్చి చెప్పాడు ఇంత గొప్పగా జరుగుతున్నది. ఏ పేపరులోనైనా వేయలేదే ఎవరికి మీరు తెలుపటం లేదే advertise చేయటం లేదే అన్నాడు. నేను చెప్పాను అయ్యా శాస్త్రీ! ఖర్చుకాని వస్తువుకు advertise చేస్తారు. ఖర్చయ్యే వస్తువుకు stock వుండదు. advertise చేయనవసరం లేదు అన్నాను. మంచిదానికి advertise చేయనక్కర లేదు. ఆ మాదిరి చెప్పినప్పుడు తాను చాలా సంతోషించాడు. ఇదే నిజమైన నిస్వార్థమైన సంస్థలు అన్నాడు. అనేక సంస్థలు మీరు చూడండి medial college Eng colleges Raman colleges Raman hostels డబ్బు కోసం. మాకు అదంతా అక్కరలేదు. మాకు కావలసిన ధనము ఒక్కటే విద్యార్థుల యొక్క సద్గుణములే ధనము. వీరు సద్గుణవంతులౌతే అదే పెద్ద ధనము. దాని నిమిత్తమై నేను ఇన్ని విధములుగా పోరాడుతున్నాను. కనుక నా ఆశయములకు తగినట్టుగా అధ్యాపకులు

srisathyasaivachanamrutam

కూడను తోడునీడగా ఉంటుండి తగిన రీతిగా దీనిని అభివృద్ధి గావిస్తారని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా దీర్ఘ ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

**పిల్లలను ప్రోత్సాహపరచండి**

ఇంకొకటి అధ్యాపకులు. కొన్ని complaints వస్తుంటాయి. ఈ కంప్లైంట్సులో మనము ఏమాత్రము ప్రవేశించకూడదు. ఇది మంచిది కాదు అధ్యాపకులకు ఎందుకంటె టీచర్సు ఈ విధముగా కంప్లైంటు చేస్తే విద్యార్థులను badని అనుసరించవ చేసే వారౌతారు. కనుక ఈ విధంగా complaint అనేది ఏమాత్రము ఉండకూడదు. ఒకరిపై ఒకరు ఏమాత్రము చెడ్డ తలచుకోకూడదు. అందరూ ఒక సంస్థలో ఉన్న కుటుంబీకులుగా ఉండాలి. ఈ సంస్థ ఒక కుటుంబము. అధ్యాపకులందరు brothers. ఒక్క కుటుంబముగా మనము భావించుకున్నప్పుడు ఈ complaintsకు మనము అవకాశము ఇవ్వకూడదు. అధ్యాపకులలో కూడను ఒకరిపైన ఒకరు చెప్పుకోటం జరుగుతున్నది అది మంచిది కాదు. ఉత్తమ అధ్యాపకులు ఈ విధమైన చిల్లర మార్గములో ప్రవేశించరాదు. నీ పని నీవు చేయి. ఎవరి పని వారు చూచుకోండి. Do your duty sincerely. మీకు కావలసినవి నన్ను అడగండి నేను అనుకూలములు చేస్తాను. అంతేగాని complaints మాత్రం ఉండకూడదు. ఇంక పిల్లలను inspire చేయండి. ఈ విధముగా అధ్యాపకులు ఆదర్శవంతమైన అధ్యాపకులుగా తయారుకావాలి. మనం కూర్చోటములోగాని, నడచుకోటంలోగాని, మాట్లాడటంలోగాని అన్నింటిలోను ఒక ఆదర్శము నిరూపించాలి. అప్పుడే పిల్లలకు సరియైన రీతిలో చెప్పటానికి వీలవుతుంది. కొంతమంది పిల్లలు చాలా వికారంగా కుర్చీపైన కూర్చొని ఉంటారు. కారణం ఏమంటే అధ్యాపకులు ఆ విధంగా కూర్చోటం వలన పిల్లలు ఆ రకంగా కూర్చుంటారు. అధ్యాపకులు చక్కగా కూర్చుంటే విద్యార్థులు చక్కగా కూర్చుంటారు. అందరూ strictగా ఉండాలి. అది నాకు చాలా అవసరము. అది చేస్తే నాకు ఎంతో ఆనందము వేస్తుంది. పిల్లలు straightగా కూర్చున్నప్పుడు ఎంతో ఆనందము వేస్తుంది. వాళ్ళు వంగి కూర్చుంటే చాలా బాధ కలుగుతుంది. అది తప్పేమీ కాదనుకుంటాముగాని అది పెద్ద ఆదర్శవంతమైన తప్పు. నీవు చక్కగా కూర్చుంటే ఇతరులు చక్కగా కూర్చుంటారు. మనము చేసేది చూపేది నేను అట్లే

sri sathyasai vachanamrutam

ఉంటాను. అదే నాకు తృప్తి. నేను correctగా ఉంటాను. correctగా చేస్తాను. correctగా చెబుతాను. కనుక నాకు చెప్పే అధికారము ఉంటున్నాది. ఎలాంటి సమయంలో కూడ నేను bend చేయను. అందువలన నేను 64 అయినప్పటికి చక్కని చెఱకు గుండు మాదిరి ఉంటున్నాను.

అధ్యాపకులారా! ఇది మన ఇల్లు. మనలో మనకు ఉన్న లోటుపాట్లు చక్కదిద్దుకోటం మన కర్తవ్యము. మనలో ఉన్న లోటుపాట్లు సరిదిద్దుకోవటమునకు మనకు అధికారము ఉంటున్నది. ఈ సంవత్సరము ప్రారంభమునందు అన్ని రకములుగా చక్కగా సరియైన discipline చేస్తే భవిష్యత్తులో ఆదర్శముగా అభివృద్ధి అవుతుంది. అందుకోసమే V.C; Registran బెంగుళూరుకు వచ్చినప్పుడు చెప్పాను. నేను వస్తున్నాను. ఈ తూరి వదలిపెడితే ప్రయోజనము లేదు. ప్రతి దానియందు నేను interfere అవుతానని చెప్పాను. classes విషయంలోగాని, teachers విషయంలోగాని నేను ప్రవేశిస్తానని చెప్పాను. లేకపోతే ఇది ఒక సత్రమా చావడియా freeగా మనము education ఇస్తూ పిల్లలను ఎందుకు చెడపాలి. పిల్లలను అభివృద్ధి గావించి ఆదర్శ పురుషులుగా తయారు చేయాలని తలపెట్టి కేవలము ఇది సత్రము మాదిరి తయారు చేస్తే ఇది ఏమీ ప్రయోజనం లేదు. కనుక ఈ పిల్లలకు సరైన శిక్షణ ఇచ్చే నిమిత్తమై నేను ఇందులో ప్రవేశిస్తున్నాను. అప్పుడే సరియైన విధముగా ఈ సంస్థ రూపొందుతుంది. దీనికి తగినట్టుగా అధ్యాపకులు కూడను చేదోడు వాదోడుగా ఉంటుండాలి. అధ్యాపకులు విద్యార్థులను ఈ విధముగా గమనించాలని ఆశిస్తున్నాను. ఎవరైనా మీకు తగిన respect ఇవ్వకపోతే తగిన disciplineగా నడచుకోకపోతే తక్షణమే క్లాసులో నుండి బయటకు పంపండి. అదే మీరు నాకు చేయవలసిన సహాయం. ఈ విధంగా ఇక్కడ మీరు, అక్కడ హాస్టలులో warden, పిల్లలు ఈ విధముగా ప్రవర్తిస్తే నాకు అంత పెద్ద భారము ఉండదు. మీరు మీ పనులు చేయకుండా పోవటం చేతనే బాధ్యత నాపై పడింది. కనుక నా దీంట్లో భాగము వహించి ఈ విధమైన సహాయము లోపల స్వామికి తోడ్పడాలని ఆశిస్తున్నాను.

**(తేది. 25-06-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

srisathyasaivachanamrutam